# ఖైర్‌గూడ ఓసీపీలో వన మహోత్సవం



మొక్కనాటి నీరు పోస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్



రెబ్బెన తహసీల్దార్ కార్యాలయంలో మొక్కనాటుతున్న ఆర్డీవో

రెబ్బెన, ఆగస్టు 21: బెల్లంపల్లి ఏరియా లోని ఖైర్‌గూడ ఓసీపీలో బుధవారం వన మహోత్సవం కార్యక్రమం లో భాగం గా కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ రీజీయన్ సేఫ్టీ జీఎం కేహెచ్‌ఎన్ గుప్తా, బెల్లంపల్లి రీజీయన్ సేఫ్టీ జీఎం రఘుకుమార్‌లతో కలిసి బెల్లం పల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ మొక్కలు నాటి నీరు పోసిన అనంతరం మాట్లాడారు. సింగరేణి సీఎండీ బలరాం ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా బుధ వారం ఒక్క రోజే లక్ష మొక్కలు నాటడం కోసం ప్రణా ళికలు సిద్ధం చేశామన్నారు.

**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆసిఫాబాద్ ఆర్డీవో లోకే శ్వర్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహసీ ల్దార్ కార్యాల యం ఆవరణలో బుధవారం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి నీరు పోసిన అనంతరం మాట్లాడారు.

**మొక్కల సంరక్షణ అందరి బాధ్యత**

మందమర్రి, ఆగస్టు 21 : మొక్కల సంరక్షణను అందరు బాధ్యతగా తీసుకోవాలని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అన్నారు. వనమహోత్సవంలో భాగంగా రామకృష్ణా పూర్ ఓపెన్ గని ఆవరణలో బుధవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఏఐటీ యూసీ బ్రాంచి కార్యదర్శి సత్యనారాయణ ఉన్నారు.

## ఆక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్/రెబ్బెన, ఆగస్టు 21: రెబ్బెన మండలంలోని గోలేటి గ్రామపంచా యతీలో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన ఎంపీడీవో మాజీ సర్పంచ్ ఈజీఎస్ ఏపీఎం లపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతి నిధి ఆంజనేయులు గౌడ్ డిమాండ్ చేశారు. కలె క్టర్ వెంకటేష్ దోత్రేను కలిసి వినతిపత్రం అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోలే టి గ్రామపంచాయతీలో ఇంకుడు గుంతలు మరుగుదొడ్ల గ్రామపంచాయతీ నిధులు మొత్తం కలిపి కోటి రూపాయలకు పైగా నిధులు కాజేశా రని అన్నారు. 750 మందికి మరుగుదొడ్ల బిల్లు లు 630 మందికి ఇంకుడు గుంతల బిల్లులు చెల్లించలేదన్నారు. 2023లో చేసిన ఆందోళన ఇచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో కొంత మొత్తాన్ని రికవరీ చేశారని తెలిపారు. మొత్తం సొమ్ము రిక వరీ చేసి ఆ మొత్తాన్ని వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై కృష్ణకుమారి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మల్రాజు రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి చేపురి నవీన్ గౌడ్, నారా నాగమ్మ, వెంకటేష్ పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయం ఎదుట ధర్నా

మందమర్రి, ఆగస్టు 21: రెండు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని సింగరేణి మందమర్రి ఏరియాలోని కేకే ఓసీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు బుధవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌వీఆర్ యాజమాన్యం తమకు రెండు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదన్నారు. సక్రమంగా వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు ఏరియా జీఎం దేవేందర్‌కు వినతి పత్రం సమర్పించారు.

## ఓటర్ జాబితా సర్వేకు సహకరించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఆగస్టు 21: జిల్లాలో సెప్టెంబర్ 15 వర కు కొనసాగనున్న బిఎల్‌వోల ఇంటింటి ఓటర్ జాబితా సర్వేకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. కలెక్టరేట్ ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఇంటింటి ఓటర్ జాబితా సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతిని ధులు పాల్గొన్నారు.

## బంద్ విజయవంతం

వాంకిడి, ఆగస్టు 21 : ఇటీవల సుప్రీం కోర్టు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పుకు నిరసనగా దళిత సంఘాలు భారత్ బంద్‌కు పిలుపు మేరకు మండ ల కేంద్రంలో బుధవారం స్వచ్ఛందంగా సం పూర్ణ బంద్ పాటించారు.

జైనూర్, ఆగస్టు 21 : మండల కేంద్రంలో దళిత గిరి జన సంఘాలు ఎస్సీ, ఎస్టీల వర్గీ కరణ తీర్పును నిరసిస్తూ ప్రదాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు.
















